# ఇదో నాటకం

- అయ్యగారి శ్రీనివాసరావు

"అన్ని విధాలా బాగుంటే మరింకేం? ఖాయం చేసేయండి నాన్న గారూ!'' అన్నాడు విశ్వనాథం.

అతడు అప్పుడే ఆఫీసు నుంచి వచ్చాడు. బట్టలు మార్చుకుని ముఖం కడుక్కుని కూర్చున్నాక తండ్రి ఆ రోజు టపాలో వచ్చిన ఉత్తరాన్నిచ్చాడు. అది సుబ్బారాయుడు రాసింది. తన చెల్లెలుకి పెళ్లి సంబంధం కుదుర్చుతున్న మధ్యవర్తి అతడు. ఉత్తరం పూర్తిగా చదివాక తండ్రితో తన అభిప్రాయాన్ని చెప్పాడు. అతడికి ఆ సంబంధం అన్ని విధాలా బాగున్నట్లేననిపించింది.

అందుకే పక్కనే ఉన్న భార్య సుశీలతో కూడా అన్నాడు.

"సుశీలా! ఏమంటావ్? ఈ సంబంధం ఖాయం చేసేస్తే మంచిదేనా?'' సలహా అడిగే తరహాలో అడిగాడు.

ఆ మాటకు జవాబుగా ఆమె "అన్ని విధాలా బాగుందిగానీ...'' అంటూ అర్థోక్తిలో ఆగిపోయింది.

అలా అర్థోక్తిలో ఆగేసరికి ఏదో విషయం ఉందని గ్రహించిన విశ్వనాథం "ఏంటి సుశీలా! ఏమైనా డౌటా?'' అడిగాడు.

ఆ అడగడంలో ఆత్రుత ఉంది.

దానికామె సమాధానం చెప్పేటంతలోనే విశ్వనాథం తండ్రి అందుకుని "డౌటంటే మరేం లేదు! ఆ పిల్లాడి తల్లికి పెద్ద రోగం ఉందిట'' అన్నాడు నెమ్మదిగా.

"అంటే...?'' అర్థం కాక అడిగాడు విశ్వనాథం.

"అదేనండీ! కుష్టువ్యాధి...'' అంది భార్య వివరణ ఇస్తూ.

"ఔనా! మొన్న ఆవిడ అందుకే పెళ్లి చూపులకి రాలేదుట'' అన్నాడు తండ్రి.

ఆమాట విన్న విశ్వనాథం "అయినా చూస్తూ, చూస్తూ కుష్టువ్యాధి వున్న ఆమె కొడుకుకెలా ఇస్తాం నాన్నగారూ! అయినా ఇలాటి సంబంధం తేవడానికి సుబ్బారాయుడికైనా బుద్ధి ఉండొద్దూ...'' అన్నాడు కాస్త చిరాగ్గా.

ఇందాకట్నుంచీ వీళ్ల సంభాషణ వింటూ 'ఎలా కలుగజేసుకుందామా?' అని ఆలోచిస్తున్న విశ్వనాథం తల్లి అలివేలు ఆత్రుతగా కొడుకు దగ్గరికి వచ్చింది.

"కుష్టు వ్యాధి ఉన్నది కుర్రాడికి కాదురా! అతడి తల్లికి'' అంది గాభరాగా. ఆమె ఆత్రుత ఆమెది. కూతురుకి పాతికేళ్లు వయసొచ్చింది. ఎన్ని సంబంధాలు చూసినా ఏదో లోపంతో అన్నీ కుదరకుండా పోయినవే. అలాటి సమయంలో ఇరుపక్షాలకీ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న సంబంధం ఇది. అలాటి ఈ సంబంధం కుదిరితే కూతురు జీవితం బాగుపడుతుందని ఆమె ఆశ. కానీ ఆ అవకాశం రానివ్వకుండా భర్త, కోడలూ అలా అనేసరికి ఆమె గుండెలో రాయి పడింది ఈ సంబంధం కూడా ఎక్కడ తప్పిపోతుందోనని.

"కుర్రాడి తల్లికి కుష్టువ్యాధి ఉంటేనేం. కుర్రాడు బాగానే ఉన్నాడుగా'' అన్నాడు విశ్వనాథం.

ఆ మాటకి తల్లి ఆత్రుతగా "అయ్యో! పిల్లాడికేం లేదురా! నిక్షేపంలా ఉన్నాడు. పిల్లాడు మనకి ముఖ్యంగానీ అతడి తల్లి కెలాగుంటేనేం?'' అంది.

ఆ మాటలు విన్న సుశీల ఒక్కసారిగా అవాక్కయింది. ఆ మాటలన్నది తన అత్తగారేనా? అనిపించింది. అందుకే ఆమె ఇది వరకు అన్నమాటలు ఆమెకు అప్పగించే తరుణం వచ్చిందనిపించింది.

"అదేంటత్తగారూ! తల్లికి కుష్టు వ్యాధి ఉంటేనేంటని నెమ్మదిగా అడుగుతారా? ఎంతైనా ఆ తల్లికి కొడుకే కదా?'' అంది.

"అయితే ఏం అంటావే నువ్వూ...'' అంది కోడలునుద్దేశించి అత్తగారు. ఆ మాటలో విసుగూ, కోపం ధ్వనిస్తున్నాయి.

ఆ మాట విన్న విశ్వనాథం తండ్రి కృష్ణమూర్తి భార్య అలివేలుతో-

"ఏంటనడానికి ఏముందే ఇందులో. వెర్రిదాన్లా ఉన్నావు. అదేమైనా మామూలు రోగమా? చూడ్డానికెంత అసహ్యంగా ఉంటుందో. పైగా అంటువ్యాధి కూడాను. చూస్తూ చూస్తూ అలాటి ఇంట్లో పిల్లాడికి ఇవ్వమంటావేమిటే?'' అన్నాడు.

ఆ మాట విన్న విశ్వనాథం "సుశీలా! నువ్వు కూడా ఏంటలా అంటావ్ పాతకాలపుదానిలా. కుష్టు వ్యాధి మీరందరూ అనుకుంటున్నట్లుగా భయంకరమైన రోగమేమీ కాదు. దానికెన్నో మందులున్నాయి. దానికస్సలు భయపడవలసిన అవసరమే లేదు'' అన్నాడు భార్యను మందలిస్తూ.

ఆ మాట విన్న తల్లి అలివేలు "మా బాగా అన్నావురా! ఐనా ఇదేమైనా పూర్వకాలమా? అయినా నువ్వూరుకో సుశీలా. ప్రతీదానికీ అడ్డుపడకు'' అంది కోడల్ని కసురుకుంటూ.

"ఒరేయ్ విస్సూ! నువ్వెన్నయినా చెప్పు. చూస్తూ చూస్తూ కుష్టువ్యాధి ఉన్న ఇంట్లో ఇవ్వడం నాకెందుకో ఇష్టపడడం లేదురా!'' అన్నాడు కృష్ణమూర్తి.



"ఇష్టపడకపోతే కూతుర్ని గుండెల మీద కుంప టిలా మోస్తూ కూచోండి. ఇదో చాదస్తపు సంత. ఒక పక్క కూతురు గుర్రంలా ఎదిగి కూర్చుంది. దాని నెత్తిమీదకి పాతికేళ్లు వచ్చాయి. దొరక్క దొరక్క ఒక యోగ్యమైన కుర్రాడు దొరికితే వంకలు పెడుతు న్నారు. చెయ్యడం చాతకాదు గానీ వంకలు పెట్టడా నికి ప్రతివాళ్లూ తయారైపోతారు" అంది కడుపు లోని ఉక్రోషాన్నంతా వెళ్లగక్కుతూ. ఆవిడ బాధ వేరు. భర్త మంకుతనం, దానికి తోడు కోడలు అడ్డు పుల్లలు. ఈ రెండింటితోటీ కూతురుకి కుదరవలసిన సంబంధం కాస్తా కుదరకుండా పోతుందేమోననే భయం. అదే సగటు మధ్యతరగతి తల్లి భయం.

"ఇంతకీ ఎవరు చెప్పారు నాన్నా ఈ విషయం?" అడిగాడు విశ్వనాథం.

"నా స్నేహితుడు సచ్చిదానందం లేడూ. వాడు మొన్న వచ్చిన పెళ్లివార్ని చూశాడు. వాళ్లు వాడికి దూరపు బంధువులట. వాళ్లు వెళ్లాక నాకు చెప్పాడు. ఆ విషయం సుబ్బారాయుడ్ని అడిగితే నిజమేనన్నాడు." అంటూ కొడుకు అనుమానం నివృత్తి చేశాడు తండ్రి కృష్ణమూర్తి.

ఆ మాట విన్న అలివేలు "గిట్టని వాళ్లెన్నైనా చెబుతారు. అన్నీ నమ్ముకుని బంగారం లాంటి సంబంధం వదులుకుంటామా? అయినా ఆ ముసల్ది ఎన్నాళ్లుంటుంది? రాలిపోయే పండు టాకు" అంది సాగదీస్తూ.

"పోన్లే అమ్మా! మనం పిల్లనిస్తున్నామని ఆవిడ పోవాలని ఎందుకు కోరుకోవాలి? అయినా కుష్ఠు వ్యాధికెన్నో మందులున్నాయి. ఇప్పుడది మరీ సులువైంది. ఇదివరకు రెండు సంవత్సరాలు చేసే వైద్యం ఇప్పుడు ఆరు నెలలు చేస్తే సరి. దానికంత బెంగ పడక్కరలేదు. అదికాక ఇంకేమైనా లోపాలు న్నాయా?" అడిగాడు విశ్వనాథం.


"మరేమీ లేవురా! ఆ లోపం లేకపోతే మిగతా అన్ని విషయాల్లోనూ నిక్షేపం లాంటి సంబంధం" అన్నాడు తండ్రి.

ఆ మాటలు విన్న సుశీల "అది చాలదుటండీ? అయినా మనకెందుకు లెద్దురూ. నిక్షేపంలాంటి కుటుంబంలోకి అలాటి వంకర టింక ర్లున్నవి తెచ్చుకో వడం. మనకి మరో మంచి సంబంధం దొరక్కపోదు" అంది.

ఆ మాట విన్న అత్తగారు "అదేమిటే అలా అంటావ్. అసలు మొదట్నుంచీ చూస్తున్నాను. అసలీ అడ్డపుల్లలన్నీ వేస్తున్నదీ, మామగారికీ, మొగుడికీ పురెక్కిస్తున్నదీ నువ్వేనే" అంది కాస్త విసురుగానే.

ఆ మాటకి సుశీల మాత్రం ఏవిధంగానూ ఉద్రే కానికి లోను కాలేదు. ఆవిడ మాటలకు జవాబుగా "అత్తగారూ! దారిని పోయే తద్దినాన్ని నెత్తికెక్కించు





## మత్తెక్కించే మగువ

అందాల పోటీనుంచి అంతర్జాతీయ నటిగా ఎదిగిన ఐశ్వర్యారాయ్ ఇప్పుడు సరికొత్త గెటప్‌లో కన్పిస్తోంది. నవరసాల్లో శృంగారానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారు మన కవులు. ఇప్పుడు చాలామంది తారలు శృంగార సన్నివేశాలకి సై అంటూంటే, మరికొందరు మడి కట్టుకు కూర్చున్నట్టున్నారు. అయితే వారి మనసులు కూడా కరిగి తమ అభిమానులకు విందు చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు ఐశ్వర్య రాయ్ తన నటనలో కొంచెం శృంగారం పాళ్ళు కలుపుతోందంటున్నారు. ఆమె నటిస్తున్న ఆంగ్ల చిత్రం 'బ్రైడ్ అండ్ ప్రెజుడిస్'లో ఆమె కొన్ని హాట్ సన్నివేశాల్లో నటించింది. ఆమె నెచ్చెలికాడు వివేక్‌తో కలిసి నటిస్తున్న 'క్యా హో గయా నా?'లో కూడా ఆమె మత్తెక్కించే ముద్దు సన్నివేశంలో నటించిందిట. ఈ సినిమాల విడుదల కోసం అభిమానులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు.

కోడం మనకెందుకు? మనకి మరో మంచి సంబంధం దొరక్కపోదు. అయినా ఈ సంబంధం చేయడానికి మీకు మనసెలా ఒప్పుతుంది. మొన్న శ్రీను పెళ్లి మాటలప్పుడు పిల్ల మేనత్తకి "బొల్లి" ఉందంటేనే ససేమిరా వద్దన్న మీరు దీనికెలా ఒప్పుకుంటారు చెప్పండి" అంది.

మరిది పెళ్లి మాటలప్పటి సంఘటన గుర్తొచ్చి ఆ మాటకేం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు అత్తగారికి. పచ్చి వెలక్కాయముక్క గొంతుకడ్డం పడ్డట్టు కిక్కురుమనలేక పోయిందావిడ. కోడలు ఈ రకంగా కసి తీర్చుకుంటోందని ఊహించని ఆవిడ మనసులో గిజగిజలాడి పోతుంది.

దానికితోడు ఆ మాట విన్న కొడుకు విశ్వనాథం కూడా "ఔనమ్మా! అదీ నిజమే. తమ్ముడి పెళ్లి విషయంలో పిల్ల మేనత్తకి బొల్లి ఉందంటేనే వద్దని పట్టుబట్టి నానా రభసా చేశారు కదా నువ్వూ చెల్లీని. ఇప్పుడు స్వయాన తల్లికి అంతకంటే భయంకరమైన కుష్ఠువ్యాధి ఉందంటే ఎలా ఇచ్చేస్తాం చెప్పు. నువ్వు ఒప్పుకున్నా చెల్లి ఒప్పుకోదేమో! అది చూడండి. మీరంతా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి. నాకు పనుంది" అంటూ అక్కడ్నుంచి లేచి తన గదిలోకెళ్లిపోయాడు.

ఇంక వాడితో ఆ ప్రసక్తి తెచ్చినా వినడు. పైగా చిరాకు పడతాడు. అందుకే మౌనం వహించింది. కానీ మనసు అసహనంతో రగిలిపోతూంది. ఆ స్థితిలోనే కోడలు సుశీల వైపు గుర్రుగా చూసి లోనికెళ్లిపోయింది.

సుశీల మాత్రం అత్తగారలా చూసేసరికి మనసులోనే ముసిముసిగా నవ్వుకుంది. అత్తగారు అంతకంటే ఏమీ చేయలేదని తెలుసు. పైకి ఆమె అలా నవ్వుకున్నా ఆమె మనసులో ఆ సంఘటన మాత్రం ఇంకా బాధ కల్గిస్తూనే ఉంది.

★★★

"అమ్మాయి నాకు నచ్చింది. మరేమీ పెద్దగా కోరికలు కోరకుండా ఫార్మాలిటీస్ కానిచ్చి పెళ్ళి నిశ్చయం చేయండి" అన్న చిన్న కొడుకు శ్రీను మాటలు విన్న తల్లి అలవేలు-

"అదేంట్రా? పెళ్లిచూపులూ, మాటలూ ఏమీ లేకుండా వాళ్ళు అడగకుండా ఎక్కడో చూసేసి నచ్చిందంటే ఎలాగరా?" అంది.

ఆ మాటకి సుశీల "అత్తగారూ! పిల్ల పరాయిదేం కాదుగా. మా పిన్ని కూతురే. వాళ్లెక్కడో దూరాన బెంగాల్‌లో ఉన్నారు. కాబట్టి మనం తారస పడలేదు. అడగడానికీ అవలేదు. ఎలాగూ పెళ్లిలో కలిసాం కాబట్టి ఒకర్నొకరు చూసుకున్నారు. నచ్చుకున్నారు" అంది.

ఆ మాట విన్న అలివేలు 'ఊ' అని మాత్రం అనేసి, కళ్లతో కోడలివైపు అదోలా చూసి లోనికెళ్లిపోయింది. అక్కడితో ఆ ప్రస్తావన తుంచినందుకు సంతోషించింది అలివేలు. కానీ ఆమె ఎక్కడికో వెళ్లి వస్తూంటే ఇంట్లో భర్త, పెద్దకొడుకు, కోడలు, చిన్న కొడుకుల మధ్య రసవత్తరంగా చర్చ సాగుతోంది.

"వాళ్లిద్దరూ ఇష్టపడ్డాక ఇంక మిగతా విషయాలదేముంది?" అంటున్న భర్త మాటలు వినబడుతున్నాయి.

"అయితే వాళ్లని రమ్మని కబురు చేసేవా?" అన్న కోడలు సుశీల మాట, తర్వాత చిన్నకొడుకు, పెద్దకొడుకుల మాటలు వినబడ్డాయి. అన్నీ భేదాభిప్రాయాలు లేకుండా ఏకగ్రీవంగా ఉన్నాయి.

అంతా వింటున్న అలివేలు తన ప్రమేయం లేకుండా ఆ చర్చ జరుగుతున్నందుకు సహించలేకపోయింది. ఆమె బయటికెళ్లడంతో ఆ చర్చలో పాల్గోలేకపోయింది. కానీ ఉంటే ఆమెనీ పిలిచేవారే. కానీ ఆ విషయం గ్రహించలేని ఆమె ఉక్రోషాన్ని దాచుకోలేకపోయింది.

అసలే పిల్లనిస్తామని అడగరాలేదు. పెళ్లిచూపులు లేవు. పై రెంటివల్లా అత్తగారుగా తన పెత్తనం చెలాయించడానికి అవకాశం రాలేదు.

కొడుకు ఏదో పెళ్లిలో పిల్లని చూడడం, నచ్చడం జరిగింది. ఇంటికొచ్చాక కొడుకు మాటవాసికి చెప్పినా దాని తర్వాత పెద్దగా ప్రాముఖ్యతనివ్వలేదు. కోడలు బంధువులు కావడంతో కోడలు కూడా తనని ఒప్పించే విధంగా బ్రతిమాలినా కాస్త బెట్టు చెలాయించేది ఆమె. కానీ ఆమెకా అవకాశం ఇవ్వకుండా అతి సామాన్యంగా చెప్పింది తమ పిన్ని కూతుర్ని మరిదికి చేసుకోమని. అది ఆమె తట్టుకోలేకపోయింది. ఇప్పుడేమో తన ప్రమేయం లేకుండా పెళ్లి చర్చ జరుగుతోంది. దాంతో ఆమె స్థానం దిగజారినట్లయింది.

ఇంట్లోకెళ్లిన ఆమెకి పెరట్లో మల్లెపందిరి దగ్గర ఒక్కర్తీ కూర్చున్న కూతురు కనిపించింది. ఆమెను చూస్తూనే-

"ఏమే సుబ్బులూ! నువ్వొక్కర్తివీ ఇక్కడేం చేస్తున్నావే?" అంది.

"పెద్దవాళ్లందరూ మాట్లాడుకుంటూంటే నాకెందుకక్కడ. నన్నెవరేనా పిలుస్తారా? పట్టించుకుంటారా? పాడా?" అంది కాస్త కోపంగా.

ఆ మాటతో అలివేలుకు విషయం అర్థమైంది. తన సంగతెలా ఉన్నా, ఇలాంటి విషయాల్లో ఆడపిల్లలు సరదా పడతారు కదా? పోనీ దాన్నేనా పిలిస్తే ఏం తప్పొచ్చింది" అనిపించింది.

అసలు వాళ్లిద్దరూ అంతలా బాధపడవలసిన



అవసరం లేదని, మామూలుగా మాట్లాడుతూంటే అది చర్చగా మారడంతో వాళ్లని ప్రత్యేకంగా పిలవ లేదని వాళ్లకి తెలీదు. కానీ ఆ సంఘటనతో వాళ్లిద్ద రికీ ఈ సంబంధం మీద సదభిప్రాయం లేదు. ఆ సంబంధమే ఇష్టం లేదు.

★★★

"అయ్యా! మా అమ్మాయి రజనిని మీ అబ్బా యికివ్వాలని అడగడానికొచ్చాము. మీరు మా మాట మన్నించి మా పిల్లని మీ కోడలుగా చేసుకో వాలి" అన్నాడు కైలాసరావు.

కృష్ణమూర్తీ, అలివేలూ ఎదురుగా ఉన్న కుర్చీ ల్లో కూర్చున్నారు. కైలాసరావుతో అతడి భార్య సుమతి, అతని చెల్లెలు శాంభవి కూడా వచ్చారు.

ఆ మాట విన్న కృష్ణమూర్తి "భలేవారండీ మీరు. మా వాడు మీ అమ్మాయిని చూసి నచ్చాకే కబురం పాము కదా?" అన్నాడు.

ఆ మాటకి కైలాసం "అడగడం మా ధర్మం కదండీ" అన్నాడు.

ఆ తర్వాత ఒకటీ ఒకటీ పెళ్లి మాటలాడేసుకుం టున్నారు. నవ్వుకుంటున్నారు. ఇవన్నీ చూస్తున్న అలివేలుకి అరికాలి మంట నెత్తికెక్కింది.

కనీసం తన ప్రమేయం లేకుండా పెళ్లి మాటలు జరుగుతున్నాయి. తన సలహా ఎవరూ అడగలేదు. పెళ్లి మాత్రం దాదాపు కుదిరిపోయే స్థాయికొ చ్చింది. అది ఆమె భరించలేకపోతోంది. కూతురి పరిస్థితీ అలాగే ఉన్నా మింగలేక, కక్కలేక ఉంది. ఎలాగైనా ఈ పెళ్లి కుదరకుండా తప్పించాలనే తలంపు చాలా బలంగా నాటుకుందామె మనసులో. ఆ సమయంలోనే కూతురు వచ్చి తల్లి చెవిలో ఏదో చెప్పింది. దాంతో ఆమె దృష్టి కైలాసరావు చెల్లెలు శాంభవి పైన పడింది. ఆవిడ చేతుల మీద, ముఖం మీద, మిగిలిన శరీర భాగాలపైనా తెల్లటి మచ్చలు కనబడ్డాయి. అది బొల్లి. అది చూసినామె మన సులో ఒక ఆలోచన మెదిలింది. దాంతో ఆమె అక్క డ్నుంచి కదిలింది. కొద్ది క్షణాల తర్వాత భర్తనుద్దే శించి-

"ఏమండీ! మీరోసారిలా వస్తారా?" అని పిలి చింది. ఆ పిలుపు విన్న కృష్ణమూర్తి లోనికెళ్లాడు.

అతడ్ని చూస్తూనే "మీకు ఆలోచనా, సాలో చనా లేదండీ" అంటూ మొదలుపెట్టి శాంభవి శరీరం మీద ఉన్న 'బొల్లి' ప్రస్తావన తెచ్చి అలాటి బొల్లి ఉన్న కుటుంబంలోంచి పిల్లనెలా చేసుకుంటా మని మొదలు పెట్టింది. అలా మొదలైన ఆమె వాదన భర్తగాని, కొడుకుగాని, కోడలు గాని, చివరికి ఆడ పెళ్లి వారు నచ్చ చెప్పడానికి ప్రయత్నించినా వినలేదు. ఆమెకు కూతురు తోడైంది. కాలికేస్తే మెడకీ, మెడకేస్తే కాలికీ వేసి వాళ్లిద్దరూ మొండి పట్టు పట్టేశారు. అది చూసి తల్లికీ, చెల్లెలికీ ఇష్టం లేక పోతే బలవంతంగా కట్టబెట్టవలసినంత అగత్యం మాకు లేదులెండి అంటూ ఆడపెళ్లివారే పిల్లనివ్వ మంటూ వెళ్లిపోయారు.

తల్లీ కూతురు ఇద్దరికీ తప్ప మిగతా అందరికీ బాధగానే వున్నా ఏం చేయలేకపోయారు.

★★★

"బుద్ధి గడ్డి తిని అన్న మాటల్ని పట్టించుకో కండి. అయినా నాకు ఆ సంబంధం ఇష్టం లేక కాదండీ. అసలు శ్రీను ఇష్టపడిన సంబంధాన్ని వద్దని తప్పించిన దగ్గర్నుంచి నేనూ, సుబ్బులూ చాలా బాధపడుతున్నామండీ" అంటూ తాము ఆ సంబంధాన్ని కాదనడానికి కారణాలు ఆద్యంతం తెలియజేసింది అలివేలు.

అంతా విన్న కృష్ణమూర్తి "అయితే ఇప్పుడేం చెయ్యమంటావ్?" అన్నాడు.

"మీరేం చేస్తారో నాకు తెలీదు. అమ్మాయికి ఎలాగైనా ఈ సంబంధం మాత్రం ఖాయం చెయ్యాలి" అంది ఓడిపోయిన ముఖంతో భర్తని చనువుగా శాసిస్తూ.

"మరి ఆవిడ ఒంటికున్న అనారోగ్యం సంగతి?" అడిగాడు.

"ఫర్వాలేదండీ! ఎలాటి రోగాన్నైనా మందులొ చ్చిన ఈ కాలంలో దేనికీ భయపడక్కరలేదండీ" అంది.

"మరి శ్రీను ఇష్టపడిన పిల్ల సంగతి?" అడిగాడు కృష్ణమూర్తి.

"ఈవిడకున్న జబ్బు ముందర, ఆ పిల్ల మేనత్తది పెద్దది కాదండి. పిల్ల నచ్చింది. సంబంధం ఖాయం చేసుకోడానికి రమ్మని వాళ్లకి కూడా రాయండి' అంది.

ఆ మాట విన్న కృష్ణమూర్తి "తనదాకా వస్తేగాని తగువు తెలియదంటారు అందుకే. అసలు ఈ పెళ్లి కొడుకు తల్లికి ఏ జబ్బూ లేదు. శ్రీను ఇష్టపడిన పిల్ల మేనత్తకి బొల్లి ఉందని, ఆ సంబంధం వద్దని మంకు పట్టు పట్టిన నీకూ, సుబ్బలక్ష్మీకీ బుద్ధి చెప్పడానికే మేమంతా ఈ నాటకమాడాం!! అన్న భర్త మాటతో-

"మీరన్నది నిజమేనా?" అంది ఆశ్చర్యంగా.

"నిజమేనమ్మా" అన్న విశ్వనాథం మాట విని అటు తిరిగింది. వెనక నుంచి కొడుకూ కోడలూ వస్తున్నారు.

"వం ఽ వ్ముల్ని క్ష వింంచ ండ త్తయ్యా. మీ మనసు కష్టబెట్టాం" అన్న కోడలు మాట విని నివ్వెరపో యింది అలివేలు.

★

## పిల్లల అమ్మకం

చైనాలో దంపతులకి ఒక బిడ్డని మించి ఉంటే నష్టపోతారు. ఉద్యోగస్తులకి ఇంక్రి మెంట్లు లేకుండా చేయటం, ఉచిత వసతుల్ని ఉపసంహరించుకోవటం, ప్రమోషన్లు రద్దు చేయటం మొదలైన ఇబ్బందుల్ని వాళ్లు ఎదు ర్కోవల్సి వస్తుంది. దాని వల్ల ఒక బిడ్డని మించి ఎవరూ కనటం లేదు. కానీ పొరబాటున మరో పిల్ల పుడితే ప్రభుత్వం కళ్లుగప్పి ఆ బిడ్డని వదు ల్చుకోటానికి చాలామంది ప్రయత్నిస్తుంటారు. కొందరు పిల్లలు లేని వాళ్లకి తమ పిల్లల్ని అమ్ము కోవటం లేకపోతే భ్రూణహత్యకి పాల్పడటం చేస్తున్నారు. ఇటీవల 27 మంది పసికందులుని బస్సులో స్మగ్లింగ్ చేస్తుంటే పోలీసులు పట్టుకు న్నారు. దుప్పట్లలోను, పరుపుల మధ్య చుట్ట బెట్టి ప్రయాణీకులు తీసుకుపోతుంటే పోలీ సులు తనిఖీ చేసి తెలుసుకున్నారు. పాపం, ఊపిరాడక ఓ బిడ్డ ఎప్పుడో చనిపోయింది. మరో బిడ్డ చావుబ్రతుకుల్లో ఉంది.

## కోపగృహంలో ఆడ బియర్

డబ్లిన్ జూలో ఇటీవల ఒక ఆడ పోలార్ బియర్ వింతగా ప్రవర్తించటం గుర్తించారు వైద్య నిపుణులు. 'మగ పోలార్ బియర్' దాన్ని తరచుగా సతాయిస్తోందని, దీని వల్ల ఆడదా నికి చిరాకు ఎక్కువైందని. బోనులో చోటు వాటికి తిరగటానికి సరిపోక ఇక ఒకచోట సోయోధ్యగా ఉండటం అసాధ్యమని తెలిసింది. మరో జూకి తీసుకెళ్లి వాటిని విశాల మైన వేర్వేరు బోనుల్లో పెట్టటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 'ఆడ బియర్'కి మరి కాస్త చోటు అవసరమని నిపుణుల పరిశోధనలో తేలటం వల్లనే ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది.

**-టి.ఆర్.ఆర్**

